(2023) 4 ఎస్.సి.ఆర్. 939

సంజయ్ దూబే

వర్సెస్

మధ్య ప్రదేశ్ రాష్ట్రం మరియు ఇంకొకరు

(క్రిమినల్ అప్పీల్ నెం.1466 ఆఫ్ 2023)

మే 11, 2023

(కృష్ణ మురారి మరియు అహసనుద్దిన్ అమానుల్లా జె.జె)

భారత రాజ్యాంగం – అధికరణలు 226,227 – బెయిల్ దరఖాస్తులో అదనపు నిర్దేశకాలు/ ఉత్తర్వులు ఇచ్చేందుకు హై కోర్టు యొక్క అధికారం – నిందితుడిపై సెక్షన్లు 376,506 ఐ.పి.సి; పోక్సో చట్టం, ఎస్.సి.ఎస్.టి చట్టం మరియు ఐ.టి. చట్టం క్రింద ఎఫ్.ఐ.ఆర్ నమోదు – ఎఫ్.యస్.ఎల్ నివేదిక అప్పీలుదారు – ఇన్స్ పెక్టర్ కు ఒక నోట్ ద్వారా డి.ఎన్.ఏ. పరీక్ష మార్గదర్శకాల ప్రకారం జరిపించమన్నారు, అయినప్పటికీ డి.ఎన్.ఏ. పరీక్ష జరిపించలేదు – ఈ లోపుగా, నిందితుడు బెయిల్ మంజూరు దరఖాస్తు దాఖలు చేసాడు – హై కోర్టు కేసు డైరీలు ప్రవేశ పెట్టమని ఆదేశించింది – కాని అందులో ఎఫ్.యస్.ఎల్ నివేదిక జతపరచలేదు – అప్పీలుదారు వృత్తి పట్ల బాధ్యతరాహిత్యంగా ప్రవర్తించినట్లు ఋజువైందని, అతనిపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అప్పీలుపై స్పందిస్తూ – హై కోర్టు చాల విస్తృతమైన కచ్చేరీలు నిర్వహించే అధికారాలు కలిగిన రాజ్యంగ న్యాయస్థానమని – అధికరణలు 226 మరియు 227 ప్రకారం మౌలిక, అప్పీలుకు సంబంధించిన, అధికారాలు కలిగి, హై కోర్టు అన్ని పరిస్థితులను పరిగణలోకి తీసుకొని న్యాయహితం కోసం కొన్ని ఆదేశం(శాలు) / ఉత్తర్వు(లు) ఇచ్చే అధికారాలు కలవు. అయితే, ప్రస్తుత కేసులో సూపరింటెండెంట్ అఫ్ పోలీసు, అప్పీలుదారుపై చర్యలు తీసుకోమని అదనపు నిర్దేశం ఇచ్చే అవకాశం ఉండదు – అయినప్పటికీ, కేసు సున్నితమైనదవటం వల్ల, ప్రధమ దృష్ట్యా నమ్మదగు వాడముగా పొలిసు అధికారి(రులు), అప్పీలుదారునితో పాటుగా నిర్లక్ష్యంగా దర్యాప్తు నిర్వహించటం వాళ్ళ, ఆక్షేపించిన ఉత్తర్వుపై జోక్యం అవసరం లేదు – నేర ప్రక్రియ స్మృతి, 1973 – సెక్షన్ 439 – శిక్షా స్మృతి,1860 – సెక్షన్లు 376,506 – లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం ,2012 – షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు (అత్యాచారాల నిరోధక చట్టం, 1989) –సమాచార సాంకేతిక

చట్టం, 2000 – న్యాయ పరిపాలన – నేర న్యాయ నిర్వహణ – దర్యాప్తు యొక్క ప్రాముఖ్యత – చర్చించారు .

ఆచరణ మరియు ప్రక్రియ – తీర్పులు – అర్థాన్వయము – అభిప్రాయపడిన : తీర్పులను యూక్లిడ్ సిద్ధంతాల్లాగా చదవకూడదు – వాటిని అధిశాసనాలుగా భావించకూడదు మరియు నిర్దిష్ట కేసులు ఆ యొక్క కేసుల్లోని వాస్తవాలకు ప్రామాణికాలుగా చూడాలి.

సంగీతా బెన్ శైలేష్ భాయ్ దతంతా వర్సెస్ గుజరాత్ రాష్ట్రం (2019) 14 ఎస్.సి.సి 522, రాష్ట్రాన్ని ప్రతినిధిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పొలిసు వర్సెస్ ఎమ్ మురుగేసన్(2020) 15 ఎస్.సి.సి 251 : (2020) 2 ఎస్.సి.ఆర్. 553 – విశీదీకరించారు.

బి.యస్.హరి. కమాండెంట్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2023 ఎస్.సి.సి ఆన్ లైన్ ఎస్.సి.413: సిద్దార్థ వశిష్ట్ వర్సెస్ రాష్ట్రం (ఎస్.సి.టీ ఆఫ్ డిల్లీ) (2010) 6ఎస్.సి.సి.1 : (2010) 4 ఎస్.సి.ఆర్. 103, మనోజ్ వర్సెస్ మధ్య ప్రదేశ్ రాష్ట్రం (2023) 2 ఎస్.సి.సి 353, గుజరాత్ రాష్ట్రం వర్సెస్ కిషన్ భాయ్ (2014) 5 ఎస్.సి.సి 108 : (2014) 1 ఎస్.సి.సి 197 – ఆధారపడ్డారు.

శ్రీనివాస జనరల్ ట్రేడర్స్ వర్సెస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం (1983) 4 ఎస్.సి.సి 353 : (1983) 3 ఎస్.సి.ఆర్. 843, మెస్సర్స్ అమరనాథ్ ఓం ప్రకాష్ వర్సెస్ పంజాబ్ రాష్ట్రం (1985) 1 ఎస్.సి.సి 345 : (1985) 2 ఎస్.సి.సి 72, బి జి యస్, ఎస్ జి యస్ సోమా జె.వి. వర్సెస్ ఎన్.హెచ్ పి .సి. లిమిటెడ్ (2020) 4 ఎస్.సి.సి 234: (2019) 17

ఎస్.సి.ఆర్. 742 , చిన్ టేల్స్ ఇండియా లిమిటెడ్ వర్సెస్ భియానా బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (2021) 4 ఎస్.సి.సి 602 – నిర్దేశింపబడినవి.

<u>నిర్దేశింపబడిన కోర్టు తీర్పులు</u>

(2020) 2 ఎస్.సి.ఆర్. 553 విశీదీకరించారు పేరా 8

(1983) 3 ఎస్.సి.ఆర్. 843 నిర్దేశించారు పేరా 18

(1985) 2 ఎస్.సి.ఆర్. 843 నిర్దేశించారు పేరా 18

(2019) 17 ఎస్.సి.ఆర్.72 నిర్దేశించారు పేరా 18

(2010) 4 ఎస్.సి.ఆర్.103 ఆధారపడ్డారు పేరా 22

(2014) 1 ఎస్.సి.ఆర్.197 ఆధారపడ్డారు పేరా 23

నేర అప్పీలు అధికార పరిధి: క్రిమినల్ అప్పీల్ నెం.1466 ఆఫ్ 2023.

ఎం.సి.ఆర్.సి. నెం. 43998 ఆఫ్ 2022 లోని మధ్యప్రదేశ్ హై కోర్టు, జబల్ పూర్ ధర్మాసనం, తేది.21.09.2022 నాటి తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

సిద్ధార్థ దవే, సీనియర్ న్యాయవాది, అవనీష్ కుమార్, సిద్ధార్ కుమార్ శర్మ, ఎస్.కే. పాండే, చంద్రశేఖర్ ఎ చకలబ్బి, అన్ ఘుల్ రాయ్, మెస్సర్స్ ధర్మ ప్రభాస్ లా అసోసియేట్స్, అప్పీలుదారు తరపు న్యాయవాదులు

ముకుల్ సింగ్, అదనపు అటార్నీ జనరల్, మ్రిణాల్ గోపాల్ ఎల్ కర్ , రాజన్ చౌరాసియా, ప్రతివాది తరపు న్యాయవాదులు

కోర్టు తీర్పు వెల్లడించినది.....

అహసనుద్దిన్ అమానుల్లా జె.

1. ఇరుపక్షాల తరపున సీనియర్ న్యాయవాది/న్యాయవాదుల తరపున వాదనలు విన్నాము

2. అప్పీలు చేయుటకు అనుమతి మంజూరు చేయటమైనది.

3. ప్రస్తుత అప్పీలు ఏకసభ్య ధర్మాసనం, జబల్ పూర్, మధ్యప్రదేశ్ హై కోర్టు 21.09.2022 న (ఇక ముందు హై కోర్టుగా పిలువబడుతుంది) యొక్క ఎం.సి.ఆర్.సి.నెం.43998 ఆఫ్ 2022 నాటి తీర్పు మరియు ఉత్తర్వులో (ఇక ముందు ఉపేక్షించిన తీర్పుగా పిలువబడుతుంది) అప్పీలుదారు వృత్తి పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్లుగా ప్రధమ దృష్యా నిర్ధారణకు వచ్చినట్లుగా నమోదు చేసారు. ఇంకా, ఉపేక్షించిన తీర్పులో అప్పీలుదారు పొలిసు శాఖలో ఎ విధమైన ముఖ్యమైన బాధ్యతలు చేపట్టనికి అనర్హుడని, మరియు అతను బాధ్యతాయుతమైన పదవికి అర్హుడు కాడని అభిప్రాయం వ్యక్తం చేసారు. పొలిసు సూపెరింటెండెంట్ చే, ప్రాధమిక దర్యాప్తు జరిపించి, నివేదికను క్రమశిక్షనాధికారికి సమర్పించబోతున్నారని గమనించారు.

4. ఉపేక్షించిన తీర్పులో అప్పీలుదారు వృత్తి పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకు, హై కోర్టు పట్ల అవిదేయతతో వ్యవహరించి, కార్యకలాపాల్లో ఆటరికం కలిగించినందుకుగాను, తగిన చర్య తీసుకోవాలని ఆదేశం ఇస్తున్నట్లు నమోదు చేసారు.

<u>వాస్తవిక పట్టిక</u>

5. అప్పీలుదారు ఇన్స్ పెక్టర్గా పని చేస్తున్న స్లీమనాబాద్ పొలిసు స్టేషన్ తో, శివకుమార్ కుష్ వా అనే ఒక నిందితుడిపై (ఇక ముందు నిందితుడుగా ప్రస్తావించబడతాడు) భారత శిక్షాస్మృతిలోని

సెక్షన్లు 376 మరియు 506 (ఇక ముందు ఐపిసి అని ప్రస్తావింపబడుతుంది), లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం , 2012 లోని సెక్షన్లు 3 మరియు 4 (ఇక ముందు "పోక్సో చట్టం" గా ప్రస్తావింపబడుతుంది), షెడ్యుల్డ్ కులాలు మరియు షెడ్యుల్డ్ తెగలు(అత్యాచారాల నిరోధక చట్టం,1989) లోని సెక్షన్లు 3(1) (డబ్లూ) (ii) మరియు 3(2)(V) మరియు సమాచార సాంకేతిక చట్టం, 2000 లోని సెక్షన్లు 67 మరియు 67-ఎ ప్రకారంగా ఎఫ్.ఐ.ఆర్. నెం.424 ఆఫ్ 2021, తేది.18.07.2021 నాడు నమోదైంది. ఫోరెన్సిక్ లాబోరేటరి నివేదికను (ఇకపై "ఎఫ్.ఎస్.ఎల్ నివేదిక" గా ప్రస్తావింపబడుతుంది) తేది.25.10.2021 నాడు పొలిసుసుపెరింటెండెంట్ కార్యాలయం, కట్నికి పంపబడింది. ఎఫ్.ఎస్.ఎల్ నివేదికకు ఒక నోటును జతపరుస్తూ డి.ఎన్.ఏ పరీక్ష మార్గ దర్శకాలనుసారంగా జరిపించమన్నారు .అయినప్పటికీ, డి.ఎన్.ఏ పరీక్ష జరిపించలేదు. ఈ లోపుగా నిందితుడు ఎమ్.సీ.ఆర్.సీ నెం.43998 ఆఫ్ 2022 ప్రకారం బెయిల్ మంజూరు ధరఖాస్తు హైకోర్టు లో దాఖలు చేసాడు.

6. విచారణ సమయంలో, హైకోర్టు కేసు డైరీలను ప్రవేశ పెట్టమంది, కాని అందులో ఎస్.ఎస్.ఎల్ నివేదికను జత పరచలేదు. దీంతో హైకోర్టు పోలీస్ సూపరింటెండెంటు, జబల్ పూర్ మరియు ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ జబల్ పూర్ కు బాధ్యత వహిస్తున్న అధికారి యొక్క వ్యక్తిగత హాజరుకు ఆదేశించింది.ది.21.09,2022 నాడు పైన ఉల్లేఖించిన ఇరువురు హైకోర్టు ముందు హాజరై, ఎఫ్.ఎస్.ఎల్ నివేదిక ది.25.10.2021 నాడు పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయం కట్నికి పంపినట్లుగా చెప్పారు. పోలీస్ సూపరింటెండెంట్ కట్నీ, అప్పీలుదారుగా ఎఫ్.ఎస్.ఎల్ నివేదికను ది.27.10.2021 నాడు డి.ఎన్.ఏ పరీక్షను మార్గదర్శకాల ప్రకారం జరిపించాలని ఒక నోట్ ద్వారా జతపరుస్తూ పంపించామన్నారు. అయినప్పటికీ, సంబంధిత మహిళ సబ్ –ఇన్స్పెక్టర్ ఎఫ్.ఎస్.ఎల్ నివేదిక అందినట్లుగా తన దృష్టికి తీసుకురాకపోవటం వల్ల తాను ఆ పని చేయలేకపోయానని చెప్పుకొచ్చాడు.

7. రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్న ప్రాజ్ఞ న్యాయవాది ది.13.09.2022 న కేసుడైరీలు, ప్రాజ్ఞ అడ్వకేటు జనరల్ గారి కార్యాలయానికి అందాయని, కాని అందులో ఎఫ్.ఎస్.ఎల్ నివేదిక లేదని హైకోర్టు చెప్పారు. దీంతో హైకోర్టు పైన చర్చించిన ఆక్షేపించిన తీర్పును వేలువరించింది.

<u>అప్పీలుదారు తరపున వాదనలు</u> :

8. ప్రాజ్ఞ సీనియర్ న్యాయవాది, అప్పీలుదారు తరపున వాదిస్తూ నిందితుడు ఎం.సీ.ఆర్.సీ. నెం 43998 ఆఫ్ 2022 ను సెక్షన్ 439 నేర ప్రక్రియ స్మృతి,1973 (ఇక ముందు "స్మృతి" గా ప్రస్తావించబడుతుంది) ప్రకారం దాఖలు చేసిన ఆర్జి కేవలం ఆధీనంలో ఉన్న నిందితుడికి బెయిల్ మంజూరికి మాత్రమే సంబంధించిందన్నారు. అందువలన, అప్పీలుదారుపై చర్య తీసుకోమనటం, శాక పరమైన విచారణకు ఆదేశించుట చెల్లదన్నారు. వారి వాదనలకు బలంగా ఈ న్యాయస్థానం వేలువరించిన తీర్పులైన, సంగీతాబెన్ శైలేష్ భాయ్ దతంతా వర్సెస్ గుజరాత్ రాష్ట్రం (2019) 14 ఎస్. సీ. సీ 522 మరియు రాష్ట్రం, ప్రాతినిధ్యం వహిస్తున్న పోలీస్ ఇన్స్పెక్టర్ వర్సెస్ ఎమ్. మురగేశన్ (2020) 15 ఎస్. సీ. సీ 251 నివేధిస్తూ, ఆధార పడ్డారు. విషయం ఎంత గొప్పదైనా, బెయిల్ మంజూరు ధరఖాస్తు విషయం నిర్ణయిస్తున్నప్పుడు, మరే ఇతర రంగంలోకి ప్రవేశించరాదని వాదించారు.

<u>ప్రతివాది- రాష్ట్రం తరపున వాదనలు :</u>

9. ఇందుకు వ్యతిరేకంగా, రాష్ట్రం తరపున ప్రాజ్ఞ న్యాయవాది వాదిస్తూ, అప్పీలుదారు చాల ముఖ్యమైన విషయంలో అవిధేయత, అసమర్ధత మరియు విధి నిర్వహణలో బాధ్యతారాహితం ప్రదర్శించాడని చాలా స్పష్టంగా కనిపిస్తోందని మరియు అందువల్ల అతని పై తప్పనిసరిగా చర్య తీసుకోవాలన్నారు. సంబధిత శాఖపరమైన సంఘం అప్పీలుదారుతో పాటు మరికొందరు అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఎఫ్.ఎస్.ఎల్ నివేదికతో పాటు కేసు డైరీలు అందించలేకపోయారని, మరికొన్ని ముఖ్యమైన దస్తావేజులను కప్పిపేట్టారని, విచారణలో తేల్చారు .

అప్పీలుదారుపై శాఖపరమైన చర్యలపై ది. 23.11.2022 నాటి సంబంధిత మధ్యంతర స్టే వల్ల, ఆ వ్యవహారానికి ఒక తార్కిక ముగింపు రాలేదని, ప్రాజ్ఞ న్యాయవాది చెప్పుకొచ్చారు.

<u>విశ్లేషణ తర్కం మరియు ముగింపు:</u>

10. ఈ విషయాన్ని ఎంతో ఆత్రుతతో మరియుఆలోచననాత్మక పరిశీలన జరిపాక, ఖచ్చితంగా చెప్పాలంటే, అప్పీలుదారు వాదనలో ఒక విషయానికి బలం ఉంది, స్మృతిలోని సెక్షన్ 439 దరఖాస్తు పరిగణలోకి తీసుకుంటున్నప్పుడు సంబంధిత న్యాయస్థానం నిర్దిష్ట అంశం దాటి నడవరాదు అనగా అదుపులో ఉన్న నిందితుడికి బెయిల్ మంజూరు చేయాలా లేక తిరస్కరించాలా అని చూడాలి. ఇక్కడ ఒక విషయం మన దృష్టిక దాటకూడనిదేమిటంటే , సంబంధిత న్యాయస్థానం ' సెషన్స్ కోర్టు కాదని, భారత రాజ్యాంగంలోని (ఇక ముందు "రాజ్యాంగం" గా ప్రస్తావింపబడుతుంది) అధికరణ 214 ప్రకారం స్థాపించబడిన మధ్యప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు.

11. ఈ ఒక్క విషయం వల్ల, ఇక ముందు వివరించబోయే కారణాల వల్ల మేము ఆక్షేపించిన తీర్పులో జోక్యం కలగ చేసుకోదల్చుకోవటం, కాని అవి వేరే కారణాలు. ఒక వేళ ఆక్షేపించన తీర్పు సెషన్స్ కోర్టుదైనట్లయితే , మేము బేరీజు వేసే అంశాలు వేరుగా ఉండేవని చెప్పటానికి మాకు ఎటువంటి సంకోచం లేదు.

12. కొద్దిగా తిరోగమనం అవసరమైంది. హైకోర్టు చాల విశాలమైన కచ్చేరీలు నిర్వహించే అధికారాలు గల రాజ్యాంగ న్యాయస్థానం. రాజ్యాంగంలోని 226 మరియు అధికరణల ప్రకారం మౌలిక అప్పీలుకు సంబంధించిన స్వయం ప్రేరిత అధికార పరుధులు హైకోర్టు కు కలవు. రాజ్యాంగంలోని 226 మరియు 227 అధికారణల వల్ల హైకోర్టుకు అన్ని పరిస్థితులను పరిగణలోకి తీసుకొని న్యాయాహితం కోసం కొన్ని ఆదేశం (శాలు)/ ఉత్తర్వు(లు) ఇచ్చే అధికారాలు కలవు. ఈ మధ్యనే బి.ఎస్. హరి కమాండెంట్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, 2023 ఎస్.సీ.సీ ఆన్లైన్ 413 లో ఇదే ధర్మాసనం ఈ విధంగా చెప్పింది:

"50. రాజ్యాంగంలోని 226 వ అధికరణ అన్యాయాన్ని సరిదిద్దేందుకు ఒక ఉపకరణ మరియు ఆ అధకారానికి ఏదైనా పరిమితి పేట్టుకుంటే , అది స్వీయ నిర్బంధం పేట్టుకోవటమే .ఇతరులతో పాటు ఉపయోగకారి సూచన : ఎ. వి. వెంకటేశ్వరన్ వర్సెస్ రామ్ చంద్ శోభ్ రాజ్ వాద్వాని (1962) 1 ఎస్. సీ. ఆర్ 573 మరియు యూపీ రాష్ట్ర చక్కెరకార్పొరేషన్ లిమిటెడ్ వర్సెస్ కమల్ స్వరూప్ టండన్ (2008) 2 ఎస్.సీ.సీ 41: రాజ్యాంగ పథకం ప్రకారం ప్రజల యొక్క హక్కులు పరిరక్షించేందుకు హైకోర్టు కు విశిష్టాధికార రిట్లు జారీ చేసేందుకు అధికారాన్నిచ్చారు. దీనికోసమే ప్రత్యేకంగా, ఈ న్యాయస్థానం ఎప్పుడు కూడ కట్టుదిట్టం చేసే, అదుపు చేసే మరియు పరిమితం చేసే విధమైన సరళతరమైన సూత్రాలేవి వెలువరించలేదు [ఈ పదాన్ని గౌరవనీయమైన భగవతి. జె (అప్పటి) ఇ. పి . రొయప్ప వర్సెస్ తమిళనాడు రాష్ట్రంలో (1974) 4 ఎస్. సీసీ3. ఎఫ్. ఐ. ఆర్ 1974 ఎస్. సీ 555] రాజ్యాంగంలో ని 226 మరియు 227 అధికరణల ప్రకారంగా వినియోగించే అసాధారణ అధికారాల గురించి చెప్పే సందర్భంలోని ది సంగ్రహించాము. నవాబ్ షకాఫత్ ఆలీ ఖాన్ (ఉల్లేఖించిన) కేసులో న్యాయ నిర్ణయం చేయబడిన విధంగా, ఇది హైకోర్టు చాల సునితీశంగా పరిశీలన చేసేందుకు అవకాశం ఉన్నటువంటి కేసు.

(ఉద్ఘాటించబడినది)

13. ఈ కేసు విషయానికి వస్తే స్మృతిలోని సెక్షన్ 439 ప్రకారంగా నిందితుడికి బెయిల్ మంజూరు చేయాలా/ తిరస్కరించాలా అనే అంశానికి హైకోర్టు పరిమితమై ఉండకుండా, పోలీస్/ దర్యాప్తు యంత్రాంగం చేసిన భారీ తప్పిదాలు న్యాయ పంపిణీ వ్యవస్థ పై ఎటువంటి దుష్ప్రభావం చూపకుండా కళ్ళు మూసుకోలేదు.

14. మా అభిప్రాయం ప్రకారం, ప్రాజ్ఞ ఏ సభ్య ధర్మాసనం సరైన కారణాలు పరిగణలోకి తీసుకోవలసిన అంశాలను తెలియ చేస్తూ, రాజ్యాంగంలోని 226 అధికరణ ప్రకారం విడిగా ఇంకొక చర్య

తీసుకోవాల్సింది. అటు తరువాత చర్య తీసుకోమన్న వ్యక్తులకి సరైన అవకాశం కల్పిస్తూ, ఆ విషయాన్ని వేరే ధర్మసనం ముందు ఉంచటం కోసం ప్రాజ్ఞ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపవలసినది.

15. న్యాయ విఘాతం జరగ కూడదనే హైకోర్టు తపన, వేరొక/సరికొత్త చర్యలు పైన చూచించిన విధంగా తీసుకొని ఉండవలసినది. ఇక్కడ మేమొక విషయాన్ని స్పష్టమేమి చేస్తున్నాయంటే ఇక్కడ మేము చేసిన పరిశీలనలు, , హైకోర్టులు బెయిల్ దర్యాప్తు యొక్క సామర్థ్యంలో కలుగజేసుకోమని కాదని స్పష్టం చేస్తుస్తాం, అదే విధంగా ప్రస్తుత తీర్పును దర్యాప్తు సంస్థలు/అధికారులను ఇరుకున పెట్టాలని కాదని స్పష్టం చేస్తున్నాం.

16.అప్పీలుదారు తరఫున ప్రాజ్ఞ న్యాయవాది వాదించిన విధంగా ఈ న్యాయస్థానం శాఖపరమైన చర్యల నిమిత్తం జారీ చేసిన "చర్య" పై ఈ న్యాయస్థానం జోక్యం చేసుకోవలసి వచ్చేది, సంగీతాబెన్ శైలేష్ భాయ్దుతంతా (ఉల్లేఖించిన) మరియు ఎం. మురుగేశన్ (ఉల్లేఖించిన) విధంగా. కాని ఇక్కడ ఈ రెండు కేసులని గమనిస్తే, వాటి వాస్తవిక పరిస్థితులు వేరు అని గుర్తు పెట్టుకోవాలి. సంగీతా బెన్ శైలేష్ భాయ్ దతంతాలో (ఉల్లేఖించిన), న్యాయస్థానం, ఒక మైనరిపై అత్యాచారం జరిగిందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, హైకోర్టు నిందితుడు మరియు అప్పీలుదారైన బాధితురాలి నానమ్మతో పాటు, ఆమె తల్లితండ్రులను కూడ బాధితురాలితో శాస్త్రీయ పరీక్షలు అనగా లై డిటెక్షన్, బ్రెయిన్-మాపింగ్ మరియు నార్కో అనాలిసిస్ పరీక్షలుచేయించుకోమని ఆదేశించటం, క్రిమినల్ న్యాయశాస్త్ర ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘించటమేనని, అంతే కాకుండా శాసనాల ఉల్లంఘనమని అందువలన నిందితుడికి జార చేసిన బెయిల్ రద్దు చేసారు. ఈ కేసులోని వాస్తవ పరిస్థితులు, సంగీతాబెన్ శైలేష్ భాయ్ (ఉల్లేఖించిన) కేసుకి పూర్తి విరుద్ధంగా ఉన్నాయని, అది అప్పీలుదారుకి ఎటువంటి సహాయం చేయదన్నారు.

17. ఎం. మురుగేశన్ (ఉల్లేఖించిన) లో, హైకోర్టు యొక్క పరిధి విచారణ జరిగే సమయంలో బెయిల్ మంజూరు లేదా తిరస్కరణకు పరిమితమైందని, ఆ పరిధి బెయిల్ మంజూరు దరఖాస్తు అంతిమంగా పరిష్కరించటంతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో హైకోర్టు బెయిల్ మంజూరు విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినప్పటికీ, పైలు తమ వద్దనే ఉంచుకొని, రాష్ట్రానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి, దోషులు /నిందితుల సంస్కరణ, పునరావాసం, పునరేకీకరణ మరియు దర్యాప్తు ప్రమాణికాలను మెరుగు పరిచేందుకు ఉత్తమ పద్ధతులను సిఫారసు చేయాలని, అలాగే జిల్లాలవారీగా రాష్ట్రం మొత్తం వివరాలను సేకరించి, తుది వివరాలు అందాక, అవి విశ్లేషించి, ఆ వివరాలను బెయిల్ మంజూరు దరఖాస్తు పరిష్కరించే సమయంలో దానిలో భాగం చేయటం, తమ పరిధిని మించటమేనని వ్యాఖ్యానించింది. ప్రస్తుత కేసులో, ఆక్షేపించిన తోప్పునాటి తేదీకి, బెయిల్ మంజూరు దరఖాస్తు నిర్ణిబద్ధంగా ఉంది. అటు గాని ఇటు గాని ఏ విధమైనతీసుకోబడలేదు.

18. సంగీతాబెన్ శైలేష్ భాయ్దుతంతా (ఉల్లేఖించిన) మరియు ఎం. మురుగేశన్ ఉల్లేఖించిన లో విస్పష్టంగా చెప్పిన ప్రతిపాదనలలో ఎటువంటి ద్వంద్వార్థాలు లేవు. కాని, పైన పేరాలలో మేము చర్చించిన విధంగా వాస్తవిక మాత్రికకు ఇవి వర్తించవు. తీర్పులను యుక్లిడ్ సిద్ధాంత్తాలా చదవకూడదని ఇప్పటికే సిద్ధంగా నిర్ణయించబడింది మరియు నిర్దిష్ట మైన కేసుల్లో అవి ఎంతవరకు నిర్ణయించబడతాయో, వాటి వరకే అవి అధికారికమైనవి. మేము సంబంధిత పేరాలకు ఇక్కడ నకలు తయారు చేయదలచు కోలేదు. కాని ఈ విషయంపై ఉన్న అధికారిక తీర్పులను ప్రస్తావించదలచుకున్నాం - శ్రీనివాస జనరల్ ట్రేడర్స్ వర్సెస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం (1983) 4 ఎస్.సీ.సీ 353 మరియు మెసర్స్ అమర్నాథ్ ఓం ప్రకాష్ వర్సెస్ పంజాబ్ రాష్ట్రం (1985) 1 ఎస్.సీ.సీ 345 - ఇతర విషయాలతో పాటు ఉద్ఘాటించబడ్డాయి – బిజియన్ సోమా జె.వి వక్సెన్ ఎన్ హెచ్ పీసీ లిమిటెడ్, (2020) 4 ఎస్.సీ.సీ 234 మరియు చినేటెల్ ఇండియా లిమిటెడ్ వర్సెస్ భయానా బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్, (2021) 4 ఎన్.సీ.సీ 602 కేసుల్లో.

19. ప్రస్తుత కేసు, ఆక్షేపించిన తీర్పు, బెయిల్ మంజూరు ధరఖాస్తు పరిష్కరణ కంటే ముందే హైకోర్టు ఇచ్చింది. ఆక్షేపించిన తీర్పును నిశితంగా పరిశీలిస్తే ది 21.09.2022నాడు వ్యక్తిగతంగా హాజరైన పోలీసు, సూపరింటెండెంట్ కట్నీ, అప్పీలుదారునికి లైన్ లోకి అటాచ్ చేసారని ది.20.09.2022 నాటి ఉత్తర్వు ప్రకారంగా మరియు శాఖ పరమైన విచారణలో భాగంగా అతనిపై ఖారీగా చర్చలు తీసుకుంటామని చెప్పారు. హైకోర్టుకు పోలీసు సూపరింటెండెంట్ కట్నీ, " ప్రాథమిక దర్యాప్తు అదనపు ఎస్.పీతో జరిపించి, ఆ నివేదికను టి.ఐ యొక్క క్రమశిక్షణాధికారికి భారీ చర్యల నిమిత్తం పంపిస్తారని చెప్పారు "

20. పైన గమనించిన విషయాన్ని హైకోర్టు , తమ ఆక్షేపించిన తీర్పులోని చివరి భాగంలో, ఈవిధంగా వెల్లడించారు:

"డి.ఎన్.ఏ నివేదికను మూడువారాల్లో సంబంధిత అధికారి ప్రవేశపెట్టాలని, పోలీసు సూపరింటెండెంట్, కట్నీ పర్యవేక్షణలో శ్యాంపిల్స్ ను పరీక్ష నిమిత్తం, డి.ఎన్.ఏ పరీక్ష ల్యాబోరేటరీకి పంపాలని, మరియు నివేదికను తీసుకోవాలన్నారు . అంతేకాకుండా సంబంధిత టి.ఐ. శ్రీ సంజయ్ డూబేపై వృత్తి పట్ల బాధ్యతారాహిత్యం, అవిధేయత, మరియు హైకోర్టు కార్యకలపాల్లో అనవసరమైన ఆటంకం కలిగించినందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. "(అట్లు (వ్రాసిన)

(ఉద్ఘాటించబడినది)

21. పైన సేకరించిన అన్ని ముఖ్యమైన చిరు విషయాలను కలిపి చదివితే, అప్పీలుదారు కంటే పై అధికారి, పోలీస్ సూపరింటెండెంట్, కట్నీ, తామే స్వయంగా అప్పీలుదారు పై చర్య తీసుకోబోతునట్లు, విచారణకు అదేశించామాని, అతని పై భారీగా చర్యతిసుకోబోతున్నామని, ఒక స్వయంప్రేరిత ప్రకటన చేసారు, అంతేకాని ఏ న్యాయస్తానం యొక్క ఆదేశం మేరకు కాదు. అందువలన అప్పీలుదారు పై చర్య తీసుకోమని ఆదేసించాల్సిన అవకాశం హైకోర్టుకు లేదు, అప్పటికే

బారిగా చర్య తీసుకోవటానికి, అప్పీలుదారుపై విచారణ చరిపించటానికి పోలీస్ సూపరింటెండెంట్, కట్నీ నిర్ణయం తీసుకున్నారు.

22. ఏదిఏమైనా,కేసు యొక్కవాస్తవాలుఎలాఉన్నాప్పటికి ప్రాధమికంగా ఇదొక ముఖ్యమైన మరియు సునిత్తమైన కేసు, ప్రధానంగా పరిశిలించి చూస్తే సంబంధిత పోలీస్ అధికారి (లు) , అప్పీలుదారు తో సహా వారి యొక్క నిర్లక్ష్యంతో వ్యవహరించి, సరైన విధంగా దర్యప్తూ చేసి, సంబంధిత దస్తావేజులను సేకరించి, నిజాన్ని బయటకు తెచ్చే విషయంలో విఫలమయ్యరు. అటువంటి పరిస్తుతులలో నిందితుడికి అనవసరమైన లబ్ది చేకూరి, న్యాయవిఘుతం జరిగే అవకాశాలు పెరిగాయి. దర్యాప్తు పాత్ర ఎంత ప్రాముక్యామైనదో చెప్పే అవసరం లేదు మరియు ఈ విషయాన్ని ఈ న్యాయస్తానం సిద్ధార్థవశిస్ట్ వర్సెస్ రాష్ట్రం (ఎన్.సీ. టీ ఆఫ్ ఢిల్లీ) (2010) 6

ఎస్.సీ.సి 1 మరియు మనోజ్ వర్సెస్ మద్యప్రదేశ్ రాష్ట్రం (2023) 2 ఎస్.సీ.సి 353 లో గుర్తించటం జరిగింది.

23. ఈసందర్భంలో, కొంచెంభిన్నమైనప్పటికి,అనుసంధానింపబడినసందర్భంలో, గుజరాత్ రాష్ట్రం వర్సెస్ కిషన్ భాయ్ (2014) 5 ఎస్.సీ.సి 108 లొని తీర్పు లో న్యాయస్తానం క్రింది విదంగా అబిప్రాయపడి , ఆదేశించింది.

> “ 22. న్యాయం జరగలేదు కాబట్టి , నిర్దోషులుగా విడుదలైన ప్రతి కేసులో, న్యాయ నిర్ణయ ప్రక్రియ యొక్క వైఫల్యంగా అర్ధం చేసుకోవాలి. అలాగే, నిర్దోషి గా విడుదలైన ప్రతి కేసులో , ఒక అమాయకుడి పై తప్పుడు అభియోగం చేసారని భావించాలి. అందువల్ల ప్రతి రాష్ట్రం సరియైన విధానపరమైన యంత్రాంగం తయారు చేసి, న్యాయ హితం జరిగేల చూడాలి. అదే సమయంలో అలా చేయటం వల్ల అమాయకులకు రక్షణ లబిస్తుంది. పైన చెప్పిన ఉద్దేస్యం కొనసాగించడం ప్రతి రాష్ట్ర హోం శాఖా నిర్దోషులుగా విడుదలైనప్రతి కేసును విశ్లేషించి, ప్రాసిక్యూషన్ వారి కేసులో లోపాలు ఎక్కడ జరుగుతున్నాయో ఆ కారణాలను గుర్తించి

వాటిని నమోదు చేసుకోవాలని, ఆదేశించటం అత్యవసరంగా పరిగణిస్తున్నాము. ఈ పని పోలీసు మరియు ప్రాసిక్యూషన్ శాఖలకు చెందిన సీనియర్ అధికారులతో కూడిన స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేసి, వారికి ఆ బాధ్యత ఒప్ప చెప్పాలి. ఆ సంఘం యొక్క ముఖ్యమైన బాధ్యత పోలీసు మరియు/లేదా ప్రాసిక్యూషన్ లేదా రెంటిలో తప్పులు సరిదిద్దేలాగ చూడాలి. ప్రతి రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ వారి యొక్క శిక్షణా కార్యక్రమాల్లో జూనియర్ దర్యాప్తు! ప్రాసిక్యూషన్ అధికారులకు మార్గదర్శకమైన విషయాలను పైన చెప్పిన విధంగా, ఆచరించేలా చూడాలి. అలాగే సీనియర్ దర్యాప్తు/ ప్రాసిక్యూషన్ అధికారులకు కూడ ఆ మార్గదర్శక విషయాలతో కూడిన పునరద్యయన శిక్షకా కార్యక్రమాలను నిర్వహించాలి. ఈ శిక్షకా కార్యక్రమాలను అధికారులకు జరిపించే బాధ్యతపైన చెప్పిన సీనియర్ అధికారుల సంఘానికి శిప్ప చెప్పాలి. ప్రస్తుత తోప్పు తో పాటుగా (10 ప్రస్ఫుటమైన తప్పిదాలు దర్యాపు/ ప్రాసిక్యూషన్ వారివి ఆ కేసులోవి) మరి కొన్ని తీర్పులు కూడ ఆ శిక్షణా కార్యక్రమాల్లో చేర్చాలి. మార్గదర్శక విషయాన్ని పైన చెప్పిన స్థాయి సంఘం ఏటా కొత్త విషయాలతో, అనగా సరికొత్త శాస్త్రీయ దర్యాప్తు సాధనాలు, న్యాయస్థానాల తీర్పులు కేసుల వైఫల్యాలు పరిగణలోకి తీసుకుంటూ, ఇవ్వన్నీ శిక్షణలో భాగంగా ఉండేలా చూసుకోవాలి మేము ఇంకా ఈ శిక్షకా కార్యక్రమం 6 నెలల్లో మొదలవ్వాలని ఆదేశిస్తున్నాం. దీనివల్ల సున్నితమైన విషయాలతో వ్యవహరించే దర్యాప్తు/ ప్రాసిక్యూషన్ కి సంబంధించిన వ్యక్తలు పూర్తిగా సుశిక్షితులై ఉంటారు. అటుపైన, లోపాలు ఏమైనా జరిగితే, వాళ్ళు, అమాకత్వం ప్రదర్శించలేరు, వారి లోపాలకు, వారు శాఖపరమైన చర్యలు అనుభవించాల్సి ఉంటుంది."

(ఉద్ఘాటించటమైనది)

24. పైన పేర్కొన్న విషయాలను గౌరవపూర్వకంగా పునరుద్ఘాటిస్తూ, ఒక సారూప్యతను కల్పిస్తూ, లోపాలు తీవ్రమైనవి గనుక, మరో ముఖ్యంగా, పోలీసు సూపరింటెండెంట్ కట్నీ, దర్యాప్తులో లోపాలు జరిగాయని గ్రహించి, అప్పీలుదారు (మరియు ఇతరులు) పై శాఖపరమైన చర్యలు

తీసుకోవాలని నిర్ణయించు కోవటం వల్ల. ఆక్షేపించబడిన హైకోర్టు తీర్పులోని ఆచరణాత్మక భాగం, ఇంతకు ముందు చెప్పినదాని కంటే, మరింత ఎక్కువగా, సూటిగా పునరుద్ఘాటించబడుతోంది. స్వచ్ఛంగా ఆ వాస్తవిక విషయాలు మరియు పరిస్థితులలో, ఆక్షేపించబడిన తీర్పులో ఈ న్యాయస్థానం జోక్యం అవసరం లేదు. ఖర్చుల విషయంలో మేము ఏమి ఉత్తర్వు ఇవ్వడాలచుకోవలేదు.

25. మొత్తం మీద, సమగ్రంగా ఆలోచించాక, మరియు పై పేరాల్లో చర్చించిన విధంగా, ప్రస్తుత అప్పీలు అర్హమైనది కాదని కొట్టి వేస్తూ, అప్పీలుదారుపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతంగా ప్రభావితం చేసేవి కావని హెచ్చరించటమైనది .

26. ది.23.11.2022 నాటి మధ్యంతర ఉత్తర్వు, ఈ కేసులోనిది ఎత్తివేయటమైనది అయినప్పటికీ, హైకోర్టు అప్పీలుదారుపై ఆక్షేపించిన తీర్పులో చేసిన వ్యాక్యలు, అతనిపై జరుగుతున్న శాఖపరమైన చర్యల్లో ఎటువంటి ప్రభావం చూపించకూడదని మరియు అప్పీలు దారుకు సంపూర్ణమైన అవకాశాన్ని చట్టపరంగా కల్పిస్తూ చర్యలు కొనసాగించాలని, స్పష్టం చేస్తున్నాము.

27. అప్పీలుదారు శాఖపరమైన చర్యలలో, తనకు అనుకూలంగా ఉన్న అన్ని న్యాయపరమైన అంశాలను, విషయాలను లేవనెత్తే హక్కు కల్పిస్తున్నాము. మేము పైన పేర్కొన వ్యాఖ్యలు అప్పీలుదారుపైగాని, నిందితుడిపై గాన ఎటువంటి ప్రభావం చూపవు.

అప్పీలు కొట్టివేయటమైనది

దివ్య పాండే(సహకరించనవారు : షెవాలి మోంగా, ఎల్.సి.ఆర్.ఎ)